Regd No M, 3813

ప్రతి
సోమ, గురువారము
వెలువడు
జాతీయ పత్రిక

సంపుటము ౧౯
సంచిక ౭౦

గోలకొండపత్రిక

102658

విడిపత్రిక ఒక అణా

చిత్రభాను సం॥ర
చైత్ర బ॥ ౧
గురువారము

భారతీయరాష్ట్రాలకు స్వేచ్ఛ, సంస్థానాలకు స్వేచ్ఛ

యుద్ధానంతరము భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ

క్రిప్సుగారు ప్రకటించిన బ్రిటిషుమంత్రివర్గ నిర్ణయములు, వాటి వివరణము

క్రొత్తఢిల్లీ మార్చి ... భారతదేశనాయకులతో చర్చించుటకై సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తెచ్చినయుద్ధమంత్రివర్గపు నిర్ణయములు ... ప్రకటింపబడినవి–వానిని ... భారతపడియుండును–

ఉపోద్ఘాతము

"భారతదేశముయొక్క భవిష్యత్తు విషయమై ... [illegible]

భారతసంస్థానములు నూతనరాజ్యాంగవిధానములో చేరనిష్టపడినను ఇష్టపడకపోయినను నూతనపరిస్థితులలో వర్తకరమైనంతవరకు వాటితో పూర్వము చేసుకొనబడియుండిన సంధులను మార్చుట సక్రమై యుండును–

(డి) యుద్ధమంతమగుటలోపుగా ముఖ్యవర్గము అక్షరొందిన భారతీయాభిప్రాయ నాయకులు మరి యొకపద్ధతికంగీకరించినచొ రాజ్యాంగనిర్మాణముజరుగు ... [illegible]

యుద్ధము పూర్తియైనతరువాత రాష్ట్రములలో ఎన్నికలఫలితములు తెలియుట అవసరమైయుండును ... [illegible]

రక్షణ బాధ్యత

(ఇ) ఇప్పుడు భారతదేశము ఎదుర్కొనుచున్న విషమసమయమునందును, నూతన రాజ్యాంగ ... [illegible]

పత్రికలకు క్రిప్సుగారి సలహా

[illegible]

ప్రజాప్రతినిధి పరిషత్తు

[illegible]

సంస్థానములు

[illegible]

బ్రిటిషుసామ్రాజ్యమునుండి వేరుపడుటకు హక్కులుండవు

[illegible]

అట్లాంటిక్ చార్టరు

[illegible]

ప్రస్తుతపు ఏర్పాటు

[illegible]

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర చైత్ర బ॥ ౧ గురువారము

జాతీయ వారము

ఇరువది రెండేండ్లక్రిందటి మాట క్రీ.శ. ౧౯౧౯లో రౌలెట్ బిల్లు అనుదానిని ప్రవేశపెట్టుటకై బ్రిటిషిండియా ప్రభుత్వమువారు ఏర్పాటుచేసిరి. రౌలెటుబిల్లును ప్రవేశపెట్టు కాలములో మహాత్మాగాంధీగారి నాయకత్వమున ఆసేతు శీతాచలమున హర్తాళ్ వగైరాలు జరిగెను. అన్నిచోట్ల లోవలె పంజాబులోను జరిగెను. కాని అక్కడ ఒక విశిష్టత కనిపించెను. జనరల్ డైయరు అను సేనానియు మైకేల్ ఓడ్వ్యాయరు అను లెఫ్టినెంటుగవర్నరున్నూ ఆరాష్ట్రములో పరిపాలకులై యుండిరి. అమృతసర నగరములోనివారు జలియన్‌వాలా బాగులో ౨౦౦౦౦మంది సభచేయుచుండగా వారిపై మరతోపులనుపెట్టించి తుపాకులు కాల్పించిరి. తత్ఫలితముగా ౪౦౦మంది చచ్చిరి. ౨౦౦౦ మంది గాయపడిరి. అమృతసరుల్లోని ఒక వీధిలో జనులను ప్రాకుచు పోవలెనని ఆజ్ఞాపించిరి. వీధులలో జనులను కొరడాతో కొట్టిరి. వారిని నగ్నముగాచేసికొట్టిరి. మిలిటరీ శాసనమును ప్రచారములోనికి తెచ్చి వందలకొలది మందిని అప్పుడే అక్కడనే విచారించి జైయిలుశిక్షలు ద్వీపాంతరవాసశిక్షలు ప్రసాదించిరి. ఇట్టి ఘోరాలు చాలజరిగెను. ఇవన్నియు ప్రపంచానికి తెలియకుండా ఒకసంవత్సరమువరకు దాచియుంచిరి. తుదకు అవి బయట పడ్డనే పడెను. యావద్భారతదేశము విషాదముతో క్రోధముతో బాధపడెను. ఇంగ్లీషువారికి లజ్జాకరమును భారతజాతికి అవమానకరమును అయిన యీపంజాబు దురంతాలు ఇంకను తెలియనివారు చరిత్రజ్ఞానశూన్యులు. అట్టి వాతావరణములో ఆ క్రోధములో సత్యాగ్రహము విజృంభించెను. అనుకునే సహాయ నిరాకరణాస్త్రము సునిశితమయ్యెను. భరతఖండమంతయున్న ప్ర్యాదినుండియూ ఎన్నడు కదలనిరీతిగా కదలిపోయెను. అనాటినుండియే భారతదేశజనులు ఆత్మగౌరవముకలవారై వర్తించుకొనుటకు మొదలుపెట్టిరి.

ఆపంజాబు దురంతాలు ఇప్పటికి పాతకథలయిపోయినవి. కాని అవిజరిగిన ఏప్రెల్ ౬ నుండి ౧౩ తేదీలవరకు మధ్యనుండిన ఘోర భయంకర దినములను భారతదేశము మరచిపోలేదు. మరచిపోనేరదు. మరచిపోగూడదు. ఈవారము లోనే జాలియనువాలా బాగులో హిందూ ముస్లిం ప్యౌరులరక్తము ఏకమై కరముగట్టి నేటికిని పవిత్రచిహ్నముగా భారతీయులచే పూజింపబడుచున్న విషయము చాలమంది మరచినారు. ఇట్టి జాతీయవారమీ నాల్గుదినాలలో ప్రారంభమగుచున్నది. దీనిని మరచిపోగూడదని మహాత్మా గాంధీగారప్పుడే జ్ఞాపకముచేసినారు. ఈవారములో ఖద్దరుప్రచారము హరిజనసేవ, హిందూ ముస్లిం ఐక్యత, మున్నగునిర్మాణకార్యక్రమమును సాగించవలెనని పెద్దలు శాసించియున్నారు.

అన్ని ముచ్చట్లకన్న ఈవారములో హరిజనసేవ అత్యంతావసరమని మేము అభిప్రాయపడుచున్నాము. అట్లనిన ఇతరములు అప్రధానములనియు అవి చేయగూడనివనియు మేమెన్నటికిని చెప్పము. కొందరికి ఖద్దరునిన గాఢాభిమానము. కొందరికి హిందూముస్లిం ఐక్యత అభిమానవిషయముగా ఉండవచ్చును- ఉండవచ్చునని యనుట మొదలుకొనినా నిజమైన ఆవేశముతో అస్పృశ్యులకై కృషిచేయువారిని చాలావరకు శోధించి కనుగొనవలసినది. ఈసమస్యపై ఘాటుగా ఉపన్యాసాలిచ్చే నాయకులు ప్రతివాడలోను కనబడుతారు. కాని ఏచోట హిందూముస్లిం విభేదాలు ఎక్కువగుచున్నేయున్నవి. దీని భావమేమి తిరుమలేశ?

ఇక హరిజనసమస్య. మనసనాతనసోదరులు ఈమాట చెప్పితేనే కంటగించుకుంటారు. శాస్త్రాలు చదువుతారు. వాటిని తూర్పారబట్టి మనకు దిగ్భ్రమ కలుగజేయుదురు. అయినా వారును తమఆదర్శము ప్రకారము నడుచుకొనుచున్నారు. వారును తమవిధానముచే హిందూమతమును రక్షించుచున్నామని భావించుచున్నారు. మాదురదృష్టముచేత మేము వారిభావములతో భిన్నించుచున్నాము. తత్ఫలితముగా వారిచే ఎన్ని దూచీవాట్లు తిన్నాము. అయినను మాబుద్ధిలో మార్పు కలుగలేదు. పైగా పట్టుదలయెక్కువైనదని సనాతనసోదరులతో చెప్పకొనుటకు విచారపడుచున్నాము.

ఈ హరిజనసమస్య హిందూమతానికి చావుబ్రతుకుల సమస్య అని పలుమారు చెప్పినాము. పునరుక్తిదోషమని భావింపక పూర్వాచారులు దూషింతురని భయపడక మేము మరలమరల అదేభావమునే వెలిబుచ్చుచుందుము. ప్రపంచమెట్లు తీవ్రముగా మారిపోవుచున్నదో మనము గమనింపవలెను. బలీయులగువారు బలహీనులగువారిని అణచివేయుచున్నారు. వారిని గెలిచి వారిదేశాలను ఆక్రమించుకొని అందుకల సంపదనంతయు తమ పొట్టబెట్టుకొనుచున్నారు. ఓడిపోయినవారు బానిసలగుచున్నారు. సుమారు 3000 వండ్ల క్రిందట భారతదేశమందలి ఆరణ్యకజాతులను ఆర్యులు తమదాసులనుగా చేసుకొని వారిని శూద్రులుగను అంటరానివారిగను దాసులుగనుచేసిరి. తర్వాత తమ పరిశుద్ధ రక్తములో కల్తీ ఉండకూడదని శాసించిరి. బ్రాహ్మణ పురుషుడు శూద్రస్త్రీని పెండ్లాడవచ్చునట. కాని శూద్రపురుషుడు బ్రాహ్మణస్త్రీని పెండ్లాడకూడదు. అట్లుజరిగినచో వారికి పుట్టినవారే చండాలురట! చూచినారా హరిజనులు మనకెంతటి సన్నిహితులో!

ఇప్పుడు హిట్లరేమంటున్నాడు! భారతీయులు పొట్టలపై దేకుచుండినవారు ఆనాడు అమృతసర్ నగరవీధిలో ౨౩ వండ్లనాడు జరుగనే జరిగెనని తెలిసినదేకదా. మనకు నదిచేదానికి ఇంగ్లీషువారే నేర్పినారని హిట్లరనియుండెను. హిట్లరు తన జర్మనుజాతి రక్తములో కల్తీ ఉండకూడదన్నాడు. అందుచేత యహూదీలను అంటరానివారిగాచేసి వారి ఆస్తిపాస్తులను దోచుకొని వారిని తనదేశమునుండి వెళ్ళగొట్టినాడు. శూద్రజాతులకు ఆస్తికలిగియుండే అధికారములేదని మన పూర్వ శాస్త్రకారులు శాసించియుండలేదా?

భారతదేశమువారు ఆఫ్రికాలో ఉన్నారు. వారినేవిధముగా అక్కడి ఇంగ్లీషువారు తదితరులు చూచుచున్నారు. బ్రాహ్మణాద్యుత్తమ వర్ణమువారిని మొదలుకొని అంటరానివారివరకును మాలమాదిగలను, నల్లక్రీస్తునీలను అందరి భారతీయులను మనము మాలమాదుగులనుచూచినట్లే చూచుచున్నారు. తెల్లవారికెక్కు రైలుడబ్బాలలో మనమందిరెక్కకూడదు. అప్పుడప్పుడు ఈనాడును భారతదేశములోనే ఈ "గౌరవము" మనలోని పెద్దపెద్ద బిరుదావళీ విరాజమానులకే జరుగుతూ వుండేది పాఠకులు చదువుచునేఉన్నారు. ఆఫ్రికాలోని మనవారిని తెల్లవారి హోటళ్లలో రానియ్యరు, తెల్లవారుండే వీధులలో మనవారు నివసింపరాదు. మన అగ్రహారాలలో శూద్రులును అంటరానివారునుఉండకూడదుకదా! కనడాలోనికి భారతీయులు కాలుపెట్టరాదు. సంయుక్త అమెరికాలో మనకు చాలా హక్కులు లేవు. ఇంగ్లాండులో సర్ గవర్ గారిని హోటళ్ళలోనికి రానియ్యనిది విన్నసంగతేకదా! కొన్నియేండ్లకు పూర్వము భారతదేశమునుండి కొందరిని బీదవారిని జర్మనీకి తీసుకొనిపోయి అడవిజాతులంటే ఇట్లేఉంటవని అచ్చటి "బాగేఆమా"లో పెట్టి ప్రదర్శించియుండిరి. ఇదంతా ఏమిటిది? మనపెద్దలుచెప్పే కర్మవిపాకము! దీనిని ఈవిధముగా అనుభవించుచున్నాము. హిందువులందరున్నూ పతితులైపోయినారు. మన సహవాసఫలితముగా ముసల్మానులున్నూ విదేశాలలో పతితులైపోయినారు.

ఈకళంకమును మనము తొలగించుకొనలేమా? మన హరిజనులు ముసల్మానులైతే వారు స్పృశ్యులైపోతారు. మన మతములోఉంటే అస్పృశ్యులుగనే ఉంటారు. ఈతర్కము ఏ జైమినీయ న్యాయమాలలోను ఏయితర నైయాయిక శాస్త్రములోను కానరాదు. కొన్నియేండ్ల క్రిందట తిరువాన్కూరు మహారాజుగారు దేవాలయములలోను వాటిముందుండు కోనేరులలోను హరిజనులు ప్రవేశింపవచ్చునని శాసించిరి. ఇప్పుడు తిరువాన్కూరులో అంటరానితనము లేదు. ఇందూరు మహారాజాగారును తమసంస్థానములో హరిజనులకు ఇంచుమించు అట్టిసౌకర్యాలనే కలిగించిరి. గతమాసము ఇందూరుమహారాజాగారు హరిజనవారమునాడు పంపినసందేశము సువర్ణాక్షరములతో వ్రాసి మననముచేయదగినది. తుదిలో వారిట్లన్నారు- "మన నిఘంటువులనుండి అస్పృశ్యత అనేపదాన్నే తుడిచివేయవలెను" మనరాష్ట్రములో ఎన్నటికైనా తిరువాన్కూరులోని శాసనమువంటి శాసనము రాగలుగునా! బాల్యవివాహనిషేధ శాసనమును ఎత్తి పారవేసిన శాసన సభనుండి అట్టి ఆశ పెట్టుకొనవచ్చునా? అపచారము! మహాపచారము! శాంతంపాపం!!

అయితే మొన్ననే మన ప్రభుత్వంవారు హరిజనులకు అందందు లభ్యమగు భూములను ఉచితముగ ప్రసాదించవలెనని శాసించినారు. ఏగ్రామములోనైనా సేద్యముకాని మంచిభూములు పటేలు పట్వారీల దృష్టిలోపడకుండా వారివశము కాకుండా ఈ ౧౩౫౧ ఫసలీవరకు నిలిచియుండునా? ఏ ఊసరక్షేత్రాలో హరిజనులకు లభ్యమైనను "కౌపీనసంరక్షణార్థం అయం పటాటోపః" అన్నసన్యాసి విధముగావారు ఎడ్లెక్కడనుండి తెచ్చుకొందురు? సేద్యము పనిముట్లెక్కడ లభించును? విత్తనము మున్నగువాటికి ద్రవ్యమెక్కడిది? ఇవికూడా ప్రభుత్వమువారే ఇయ్యవలెనని కోరుచున్నాము. అసలు హరిజనులకుండే బాధ లింకను తొలగనేలేదు. సర్కారీ బావులలో వారికి ప్రవేశములేదు. హరిజన దేవాలయాలకు ఇనాములున్నట్లు మాకు తెలియదు. సర్కారువారు ఇనాములనుపాలించి ద్రవ్యమిచ్చి సహాయపడుచున్న దేవాలయాలలోనికి హరిజనులకు ప్రవేశములేకపోయెను. పల్లెలలో సర్కారీ బళ్లలో హరిజనబాలురను నిర్బంధముగా ప్రవేశపెట్టవలెను- ఇవన్నియుకూడా చాలా అవసరము: అయినను మన ప్రభుత్వమువారు హరిజనులకు కలిగించుసౌకర్యాలు పైవాటికి దారితీయుచున్నవని అనుకొనుచున్నాము- హరిజనులకై ప్రత్యేకముగా ఏర్పాటుచేసినారు- వెట్టిని తొలగించుటకై ఫర్మానులు ఆజ్ఞలకూడా ప్రసాదించినారు- ఇప్పుడు భూముల నిచ్చుచున్నారు- ఇందుకు హరిజనులేకాక హిందువులందరును కృతజ్ఞులైయున్నారు.

పాఠకులు మరచిపోకుండా యీరానున్న ఏప్రెల్ ౬ నుండి ౧౩ వరకుండు జాతీయవారములో గాంధీ మహాత్ముడు హరిజనవారమును ప్రధానముగాచేసి అస్పృశ్యతను ధ్వంసము చేయుటకై శుద్ధాంతఃకరణముతో పాటుపడుదురుగాక.

సంస్థానాధీశులకు కాశ్మీర ప్రభువు హెచ్చరిక

ప్రత్యేకములైన హక్కులకై పట్టుపట్టవద్దు

ఈక్రిందివిధముగ ఒకప్రకటనలో మార్చి [illegible] తేదిన కాశ్మీరమహారాజాగారు సంస్థానాధీశులకు హితముచెప్పినారు:-

"బ్రిటిషుఇండియా రాజకీయపక్షములవారు చిరకాలమునుంచి కోరుచుండిన కోరికలను నెరవేర్చుటకు బ్రిటిషుప్రభుత్వమువారిప్పుడు ఒక విధానమును సిద్ధపరచినారు, ప్రస్తుతమున్నట్టి యూరోపీయ యుద్ధప్రమాదమునకు గురిఅగునట్లుండుటవలన యీబ్రిటిషు ప్రభుత్వమువారికిదప్పనిసరియైనది. కాంగ్రెసువిధానములోని విషయములను క్రిప్సుగారికిని తెల్లముచేసితిని.

ఇండియాలో దేశీయసంస్థానాధిపతులుకూడా ఒకముఖ్యమైనపక్షమునుకును- బ్రిటిషుప్రభుత్వమువారు వీరినిగూర్చి సంప్రదింపులు జరిపెదరు. పూర్వకాలములో జరిగిన ఒడంబడికలవల్ల తమకులభించినహక్కులకు యిటుపైనకూడా లేశమైనభంగము కలుగగూడదని సంస్థానాధిపతులలో కొందరు పట్టుదలపూనియున్నారు- సంస్థానాధిపతుల హక్కులకు భంగముకలుగకుండ చూచుటకు బ్రిటిషుప్రభుత్వమువారిదివరకు ప్రత్యేకముగా ఒక ప్రభుత్వశాఖను యేర్పాటుచేసిరి. బ్రిటిషుప్రభుత్వమువారు నిర్ణయించిన పద్ధతిప్రకారము యీశాఖవారుపనిచేయుచుందురు-

ఇప్పుడు బ్రిటిషుప్రభుత్వమువారు ఇండియాలో క్రమముగా జాతీయప్రభుత్వము యేర్పాటు చేయుటకు నిశ్చయించారు- ఈ ప్రభుత్వమువల్ల తమకు న్యాయము జరుగదని సంస్థానాధిపతులు భయపడుచున్నారు- సంస్థానాధిపతులు యిటుపై యీ ప్రభుత్వముతోనే వ్యవహరించవలసి యుండవలెను-

బ్రిటనులో ప్రభువులకును ప్రజలకును సమానమైన దేశాభిమానమున్నది- ప్రపంచములో అన్నిదేశాలలోను దేశాభిమానము కలిగివుండుట లోపమనియు తలచబడదు. యిది యోగ్యమైనభావముగానిరేమ- ఇండియాలో ప్రజలయొక్కటివంటి దేశాభిమానము కలిగియున్నారు- అటువంటి దేశాభిమానముచే సంస్థానాధిపతులు కూడా కలిగియుండవలెను- అందువల్ల ప్రజలున్నూ సంస్థానాధిపతులమీద విశ్వాసము కలిగియుండవలెను. కాబట్టి భారతజాతికి చేరినవారమైన సంస్థానాధిపతులు క్రమముగా మారవలెను.

ఇండియాలో స్వపరిపాలనము యేర్పడినపుడు ప్రతిరాష్ట్రములోను, ప్రతిసంస్థానములోనుగూడా స్వపరిపాలనము ఏర్పడవలెను. అధికములైన ప్రజాస్వామ్యములోగూడ సమానముగానే యుండవలెను. ప్రతిరాష్ట్రములోను ప్రతి సంస్థానములోను శాంతిభద్రతలను కాపాడుట, ప్రజలకు అన్నిసౌకర్యములను సమకూర్చుట మొదలైనపనులకు సంబంధించిన బాధ్యతలుకూడ సమానముగానే యుండవలెను- కేవలము రాష్ట్రములలోను, దేశీయ సంస్థానాలలోను భిన్నభిన్నములైనపనులు ఉండవచ్చును. దేశపరిస్థితులనుబట్టి భిన్నముగా జేయవచ్చును- ఈభేదములకు తగిన శైలీలు మనుష్యులుకూడ ఉండవలెను.

సంస్థానములలో ప్రజలకు యింకనుచాలా అధికముగా సౌకర్యములను కలిగించుటకు ముఖ్యముగా కావలసిన ప్రత్యేకహక్కులమాత్రమే యిటుపై సంస్థానాధిపతులకుండవలెను- సంస్థానాధిపతులైయున్న వ్యక్తులకుమాత్రము యెక్కువ పదవి గౌరవము ... కాపాడుట, ఇదివరకు సంస్థానాధిపతులు మాత్రమే ప్రత్యేకముగా అనుభవించుచుండిన భారములను తొలగించుట యిది చాలాముఖ్యమైనది.

కేవలకేవల సంస్థానాల అధిపతులు తమ సంస్థానాలకు సంబంధించిన ప్రత్యేకవిషయములను క్రిప్సుగారికి తెలుపవచ్చుననియు, సంస్థానాధిపతులు చిరకాలమునుంచి అనుభవించుచున్న హక్కులకు భంగము కలుగగూడదనియు నరేంద్రమండలి తీర్మానములు కాపాడించినారు- ఈహక్కులను నిర్ధారణగా యెవరును చెప్పజాలరు. ౧౯౩౫నుండిగూడ యివి అమలులోవున్నవి-

పూర్వమొజరిగిన ఒడంబడికలవల్ల తమకులభించిన హక్కులను లేశమైనను తొలగించకూడదని- సంస్థానాధిపతులు ప్రకటించుచున్న తమహక్కులన్నిటిని సంస్థానాధిపతులు బుద్ధిపూర్వకముగా తమసంస్థానాలలోవున్న బ్రిటిషు రాజకీయాధికారులను గౌరవపరచవలెనని వైస్రాయిగారు అనినారు- సంస్థానాధిపతులకోరికకు వైస్రాయిగారి మాట కేవలము విరుద్ధముగావున్నది-

ఇండియాలో ఫెడరలుప్రభుత్వము ఏర్పడుటకు రౌండుటేబిలుసభలో సంస్థానాధిపతుల ప్రతినిధులు అంగీకరించిరి- తమకుగల ప్రభుత్వాధికారాలలో కొన్నిటిని ఫెడరలు ప్రభుత్వమునకు మనఃపూర్వకముగా వశపరుచుటకుగూడా సంస్థానాధిపతులంగీకరించిరి- ౧౯౩౫లో ఇండియా రాజ్యాంగశాసనములో ఫెడరలుప్రభుత్వమునకు వుండవలసిన అధికారాలన్నియు పూర్తిగా వివరించబడినవి- ఇప్పుడు ఇండియాలో ఏర్పడనున్న కేంద్రప్రభుత్వమునకు యిన్ని అధికారాలు వుండవలెను.

క్రిప్సుగారు వెల్లడించదలచిన విధానము సంస్థానాధిపతులకు కేవలము హానికరముగానున్నదని సంస్థానాధిపతులందరుకూడ ఇండియాలో త్వరలో క్రమముగా జాతీయప్రభుత్వము యేర్పడుటకు సర్వవిధములతోడ్పడవలెను- ఇప్పుడు బ్రిటిషు ప్రభుత్వమువారు సిద్ధపరచినవిధానము కేవలము తాత్కాలికముగావుండవలెను.

బ్రిటిషుఇండియాకును సంస్థానములకును నడుమ గాఢమైన సంబంధములు యిప్పుడు మిక్కిలి హెచ్చుగా వున్నవి- ప్రతి భారతీయునకును స్వాతంత్ర్యము ముఖ్యముగా కోరదగినది- స్వాతంత్ర్యమునకై మనము మూలమంత్రముగా కోరవలెను- [illegible] ఇండియాదేశప్రజలందరును [illegible] ఇండియాలో ఏకరాష్ట్రము వృద్ధిపొందవలెను."

"శుభంభూయాత్"

[illegible] నిజాంగారు [illegible] ప్రత్యేకముగా [illegible] ప్రకటించినారు.

"[illegible] ఆలోచింపబడుచున్నది. [illegible] బాలాకాలమునుండి తనపెద్దన్నకడ్డ ఉండినాడు- [illegible] చున్నాడు-

ఇంకొకమాట- [illegible] యుండెను- [illegible] పూర్వకాలములో ప్రసిద్ధ [illegible]

[illegible] హార్టికల్చర్ అఫీసరుగా [illegible] విద్యాసాగరుగారు ఏర్పడినారు-

కావలెను

ఇంగ్లీషు తెనుగు వచ్చినవారున్నూ లెక్కల అనుభవముకలవారున్నూ కనీసము ౧౦ సంవత్సరములపాటు లెక్కలు (కీర్తిఖాతాలు) వ్రాసినవారున్నూ: పిల్లలు [illegible] పెన్షనుపొందినవారు [illegible] అగు ఒక గుమాస్తా కావలెను- అర్థులు స్వయముగా గోలకొండపత్రిక మేనేజరుగారితో వచ్చి మాట్లాడవలెను- జీతము అటుపై నిర్ణయింపబడును

మెదకు - కచేరీల మార్పు

(స్వ. వి.)   మెదకు, ౩౧-౩-౧౯౪౨.

చాలాకాలము నుండి ఎదురుచూచుచుండిన జిల్లాకచేరీ, అబ్కారీ కచేరీ మార్పులు అమలువచ్చినవి-గజ్వేలునుండి అబ్కారీ కచేరీ హైద్రాబాదుకు మార్చబడుచున్నది-తర్వాత జిల్లాకోర్టుగూడ మెదకుకు వచ్చెను.

సుమారు ౧౦సంవత్సరములనుండి సత్రము గాజులపేట శ్రీ రామనవమి యుత్సవము శ్రీ శాస్త్రిగారి చిన్నరసింహశాస్త్రిగారిచే నిర్విఘ్నముగా పూర్తిచేయబడినది

ఈ గ్రామమున ౪ మాసములనుండి త్రాగుటకు నీటియిబ్బందికలుగుచున్నది రెండుకోతల పంట లుగూడ నష్టమైనవి- లోకలఫండునుండి బావులు త్రవ్వబడుచున్నవి-కాని అవి శాశ్వతపద్ధతిపై త్రవ్వబడుటలేదు.

గజవెల్ అమీను మార్పు

(ఓ. వి.)

గజవెల్ గ్రామము మెదకుజిల్లా సిద్దిపేట తాలూకాలో చేరినది ఇక్కడి అమీనుగారికి మార్పు అయినది- గ్రామస్థులందరును అనేక వాద్యములతో ఊరేగింపుజరిపి సాగనంపిరి-

ఈ గ్రామమందలి ౯౦౦ల హైగాస్పు మాలులు కలవు. ఇక్కడనుక్కడ దేవస్థానములు కలవు- దానికి చౌక్కటాయను కట్టించవలెను ... [illegible]

ఇక్కడ చేనేతపు ... [illegible]

హత్యలు

[illegible]

వర్ణాంతర వివాహము

(స్వ. వి.) [illegible]

పాల్వంచ సంస్థానములోని గ్రంథాలయములవారికొక విజ్ఞప్తి

[illegible]

కే. వెం. రా. ల. నా. శర్మ
పాల్వంచ.

జిల్లాలు

వరంగల్ జిల్లా ఆంధ్రజన సంఘ నూతన ఎన్నికలు

౧౩-౩-౪౨ తేదీ శుక్రవారం నాడు హనుమకొండలో జరిగిన జిల్లా ఆంధ్రజనసంఘము యొక్క ఎన్నిక వి.రా ఆం-మహాసభ నియమావళికి విరుద్ధముగా కొంత జరిగినది. నియమావళిలోని ౨౦వ క్రమ (అ)రా॥ జిల్లాకమిటీయందు సాధారణముగా ఒక అధ్యక్షుడు. ఒక ఉపాధ్యక్షుడు, ప్రతితాలూకాకు ముగ్గురు చొప్పున సభ్యులు, ఇతర కార్యదర్శులు, కోశాధ్యక్షుడు ఉండవలెనని యున్నది- ఈసూత్రమును సరించి, కట్టు కమిటీలకు, ప్రత్యేకముగా జిల్లాకమిటీలకు, సభ్యులను ఎన్నుకొను టకు హక్కు లేదు- సూత్రమునకు విరుద్ధముగా వరంగల్ కట్టుకమిటీవారు ముగ్గురు సభ్యులను జిల్లాకమిటీకి ఎన్నుకున్నారు-ఇది నియమావళికి విరుద్ధమనియు ... [illegible]

చావా వెంకటకోటయ్య
ఖమ్మంమెట్టు.

రూపాయలలో అణా యిబ్బంది

[illegible]

ఇట్లు,
బి. రాజయ్యగుప్త
గంభీరావుపేట, కా॥ సిరిసిల్ల

శ్రీ సదానంద పఠనాలయము

(అముదలపూరు)

[illegible]

ఇట్లు
కార్యదర్శి

చందాదారులకు మనవి

[illegible]
మేనేజరు, గోలకొండపత్రిక

సమకాలికాభిప్రాయములు

హిందూముస్లిం నాయకుల సంయుక్తప్రకటన

దేశపు అంతరంగిక పరిస్థితులను గురించియు, వాయువ్యాది రక్షణోపాయములను గురించియు: నగరసంరక్షణమును గురించియు అవలంబించదగిన సంయుక్తకార్యక్రమమును గూర్చి కొందరు హిందూముస్లింనాయకులు కలిసి గతమాసములో జరిపిన పత్రికాప్రకటనమునుపై సంపాదకీయవ్యాఖ్యమువ్రాయుచు ఈనెల "హైదరాబాదు సమాచార" పత్రిక క్రొత్తరాజ్యాంగ ప్రణాళిక క్రింద ప్రవేశపెట్టబడనున్న స్టాట్యుటరీ సలహా మిటీలను జిల్లాసమావేశములు (కాన్ఫరెన్సులు) త్వరలో నెలకొల్పబడనున్నవని సూచించుచున్నది-

"అంతర్జాతీయ సహకారము" అను శీర్షిక క్రింద వ్రాయుచు ఈపత్రిక తెలుగటి సాంఘికైక మత్యసంభాషణములు విఫలమగుటకు కారణము "రాజకీయాధికారమును వశ్యించుటయందు కాంక్షించినఅర్థిత కౌతుక్యము"అని అభిప్రాయపడుచున్నది, ఇవ్వైవారలో ముస్లిమువారు ఈమధ్య దేశముయొక్క అంతరంగిక పరిస్థితులపై సమర్పించుకొనినవివేచనము, ప్రత్యేకసాంఘిక అర్థవ్యవముల(డిమాండ్సు) అందులేదని హిందూనాయకుల అంగీకరించియు దానిఅన ఎక్కువలాభమును పొందజాలకపోయిరనువిషయమును ప్రత్యేకముగ సూచించినది. ఈపత్రిక మరియునిట్లనుచున్నది. "ఇప్పటివరకునను వింధిపోలేదు. వాయువ్యా దిరక్షణమును గూర్చియేకాక, ప్రభుత్వప్రకటన ననుసరించి, అత్యవసర జాతీయప్రాముఖ్యకములు ఇతరక్షేత్రములందుకూడమయ్యకములకుగావలసిన పైఅట్టి సహాయ సహకారములతో చూపబడినను."

సంయుక్తపత్రికాప్రకటనముయొక్క ప్రేరణకర్తలను, ఇందుసంతకముచేసినవారిని అభినందించుచు, ఈప్రకటనమున తెలుపబడిన సద్భావనము నస్థిరపరచి ఒకస్థాయీసంఘమును నెలకొల్పి జాతీయప్రాముఖ్యకముగల సమస్తవిషయములను గురించియు ఇచ్చిపుచ్చుకొను భావముతో ఆలోచించుటకు గాళ్ళని పత్రిక కోరుచున్నది.

నాయకుల ప్రకటనమునకు స్వాగతమిచ్చుచు ప్రభుత్వమువారుగావించిన ప్రకటనముగూర్చి ముచ్చటించుచు ఆదేఅదనపు క్రమముగాజాతీయప్రాముఖ్యకగల ఇతరక్షేత్రములందుకూడ చూపుదురను ఆశాప్రకటనమునందు క్రొత్తరాజ్యాంగ ప్రణాళిక క్రింద ప్రవేశపెట్టబడనున్న స్టాట్యుటరీ ఎడ్వైజరీ మిటీలకుముందుగాకొందరిపత్రికవారేకొనుచున్నదిఅటువంటి మిటీలు త్వరలో నెలకొల్పబడునని ఈపత్రిక చెప్పుచున్నది- నెలకొల్పబడనున్న ఈకమిటీలు మతవిషయములు, హిందూ మహమ్మదీయ ధర్మాదాయములు, విద్యావిషయములు, పారిశ్రామిక వ్యాపారాభివృద్ధి, ప్రజారోగ్యము, ఆర్థికవిషయములు మున్నగుముఖ్యవిషయములలో అయాలిఖాగములనుపరిపాలించు ప్రభుత్వకార్యనిర్వాహకవర్గసభ్యులకును ఉద్యోగులకును సభ్యసన్నిహితసహకారమునకల్పించును, ఆయావిషయమును అనుగూర్పసభ్యులను, క్రొత్తగాఏర్పాటుచేయబడిన ప్రణాళికలను ఈకమిటీలలో చేరవలసియుండును అటువంటి మిటీలయొక్కక్షేత్రము ప్రత్యేకముగ చాలవిశాలమైనదనియు, ఆకమిటీవారుసూచనా అనావశ్యకపట్టికనుసైతము చూపింపగలరనియు పత్రికవ్రాయుచున్నది.

నగరములో ఈసహకారమునకు అనుగుణముగ "జిల్లాలలోకూడ ప్రజానాయకుల సహకారము స్వీకరించబడును. ప్రజలసహాయముతో ప్రభుత్వము నగరసంరక్షణకార్యము నిర్వహించుటకై జిల్లాలలోకూడ ప్రజానాయకుల సహకారమును పొందుసంస్థలు నెలకొల్పబడును." అని పత్రిక అంటున్నది-నవీనరాజ్యాంగ ప్రణాళిక క్రింద ప్రారంభింపబడుస్థానముచేయబడిన జిల్లాకాన్ఫరెన్సు ఈసంవత్సరమే సమావేశపరపబడునవి హైదరాబాదుసమాచారపత్రిక వ్రాయుచున్నది-ఈసమావేశములు జిల్లాఅధికారులకు ప్రజలను ఒకరినొకరిసమీపమునకు తెచ్చుటయందు తోడ్పడును. జిల్లా అధికారులు జిల్లాప్రజలఅవసరములను సూటిగా తెలిసికొనుట దీనివలన సాధ్యమగును.

నైజాముగారికి వంగ్లీప్రజల మెప్పు

సంగ్లీసంస్థానప్రజామహాసభవారు ఢిల్లీలోజరిగిన నరేంద్రమండలి సమావేశములో దేశ స్వాతంత్ర్యమునుగురించిచూపినవైఖరి అభివృద్ధి రోధకముగనున్నదనియు, సంస్థానప్రజల శీఘ్రముగను క్రిప్సు గారికి చెప్పకొని తెంటనే సంస్థానములలో బాధ్యతాయుతప్రభుత్వము నపూర్తిగా ఏర్పడవలెనని కోరబడినదిగ నైజాం గారు కోరబడుచున్నారనియు ఒక తీర్మానము నామోదించిరి- వారిని అనుసరించి ఒక్కతీర్మానము వారి అవమానమును గారికిపంపినారు.

సంస్థానప్రజలకు గాంధిగారి అభయము

"కాంగ్రెసునాయకులు క్రిప్సు గారితో మనలమాట్లాడుచారు- అప్పుడువారు సంస్థానప్రజల హక్కులనుమరువరు" అని గాంధిమహాత్ముడు మైసూరుస్టేటుకాంగ్రెసు నాయకులకు వాగ్దానముచేసినట్లువార్తా తెలిసినది.

మైసూరుస్టేటుకాంగ్రెసు అధ్యక్షునికోరిక

"సంస్థానాలప్రజల హక్కులనుగురించి మీతో మాట్లాడుటకు అనుమతినియ్యవలెను." అని మైసూరుస్టేటుకాంగ్రెసు అధ్యక్షుడు క్రిప్సు గారికి తంతివార్తపంపె దీనికి నకలును నెహ్రూగారికి పంపెను.

ఢిల్లీలో హైదరాబాదు ప్రతినిధులు

హైదరాబాదు సంస్థాన ప్రధానమంత్రియగు ఛతారినవాబుగారును విద్యాశాఖమంత్రి నవాబ్ మెహిదీయార్ జంగుబహదర్ గారు న్యాయశాఖ మంత్రిసయ్యదుఅబ్దుల్ అజీజ్ గారును రాజ్యరక్షణ మంత్రినవాబ్ సమద్ యార్ జంగుబహదరు గారును రాజ్యాంగవిషయకార్యదర్శియగు నవాబ్ అలియావార్ జంగుబహదరు గారును మార్చి ౨౫వతేదిన ఢిల్లీకేగిరి-

ఛతారినవాబు గారు నరేంద్రమండలివారితో క్రిప్సుగారితో మాట్లాడుటకైనియుక్తమగు కమిటీలోకూడ సభ్యులుగనున్నారు-కాని హైదరాబాదు అభిప్రాయములను తెలుపుటకు హి-హై-నైజాం ప్రభువుగారిచే నియుక్తులైనవారలే అపని చేయగలరు-

తిరువాన్కూరు కాంగ్రెసునాయకుల విజ్ఞప్తి

తిరువాన్కూరుస్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడగు పట్టంతానుపిళ్లె గారి ఒకప్రకటనలో ఈక్రిందివిధముగనున్నది:

"తిరువాన్కూరు స్టేటుకాంగ్రెసుపోయిన శతాబ్దముగను తిరువాన్కూరులో బాధ్యతాయుతప్రభుత్వమునకై ఆందోళనము జరుపుచున్నది- దానిఅధ్యక్షుడనగు నేను మైసూరుకాంగ్రెసుఅధ్యక్షుడు క్రిప్సు గారినిగూర్చి ఇటీవల చేసిన ప్రకటనలో చెప్పిన అభిప్రాయములతో పూర్తిగా ఏకీభవించుచున్నాను. నేడుభారతదేశములో ఉన్న రాజకీయపరిస్థితులలో సంస్థానాధీశులు వారలదివానులు సంస్థానప్రజల రాజకీయాశయములకు ఎంతమాత్రము ప్రతినిధులనుని చెప్పకొనజాలరని వారుచెప్పినమాట పూర్తిగానిజము.

"సంస్థానాలలో బాధ్యతాయుతప్రభుత్వము నేర్పాటుచేయకుండ భారతదేశ రాజకీయ సమస్యను ఎట్టిపరిష్కారముచేసినను అది ఘోరమైనట్టియు నష్టకరమైనట్టియు పొరపాటు కాగలదు- సంస్థానములలో రాజకీయస్వాతంత్ర్యసమస్యను సర్ స్టాఫర్డు క్రిప్సు గారు తెంటనే న్యాయముగా పరిష్కరింతురనిమేము విశ్వాసముతోనున్నాము. అందుకుసంస్థానములలో ప్రజానాయకులతో సంభాషించుటయేసరియైనపద్ధతియని వేరు చెప్పవలసినదిలేదు- అఖిలభారతసంస్థానప్రజామహాసభ నాయకులు సంస్థానాలలో ... ... రాజకీయముక్తిని సాధించుటకై ఈసమయమునందు తగినమైనవిధమున ఉపయోగించుకొనుటకు ఈఅవకాశమును కోల్పోరని నేను ఎంతో విశ్వసించుచున్నాను.

సుభాష్‌బోసుగారినిగురించిన అజ్మేరణకుహక్ గారి జవాబు

సుభాష్ చంద్రబోసుగారినిగురించి బెంగాలు శాసనసభ మార్చి ౨౫వతేది సమావేశమునందు సర్ నాజముద్దీన్ గారు తెలిపినఅభిప్రాయమునకు సమాధానముగ ఫజులల్ హక్ గారు మార్చి ౨౫వతేదినాటి అసెంబ్లీయొక్కసమావేశములో ఈక్రిందివిధముగ సమాధానమొసగినారు:—

"భారతదేశమునుగురించి అన్యదేశములు వారు చేయుచున్నట్టిప్రచారమైనను,అది సుభాష్ చంద్రబోసు గారిచేజరిగినను,లేక మరెవరిచేతనో చేయబడిన సమస్తము ఉపద్రవకరమైనదే. అట్టి ప్రచారమును ఎవరుచేసినను అపచారమును, దాని నిచేయుటకు కారకులైనవారలనుకూడ మనము నిరసించుచున్నాము."

బందిపోటు దొంగలు
పోవుచున్న రైలు నాపుట

మార్చి ౨౫వతేదిరాత్రి సుమారు ౨౦మందిబందిపోటుదొంగలు సహారన్పూర్ జిల్లాలో జాఫర్ కెట్టెషిషనుకదగ్గ గోరఖ్పూరుకు గచ్చెనెక్స్‌ప్రెస్‌రైలులో తెంగతి ఎరుపుపట్టికించుకు రైలుఆపిరి-వారలు టపాసులతోసహా పెనకించుకుని దుకాణములుదోచుకొనిరి- ఇంజన్ డ్రైవరును ఒకగ్రామముతోటిరి- టపాలసంచులను వగమలిరిగాని ఒకసామానుకాపాలా గోరఖ్పూరుకుపారిపోయిరి-పోలీసువారికి వర్తమానమును దేశానయొక్క ఒకగంటసేపు ఆపుచేసి ఆగంటసమయమున ... ... తెలిసినతరువాత పోలీసులు వెదకి దొంగలను పట్టుకొనుటకై పంపబడిరి.

భారతీయ రాష్ట్రాలకు స్వేచ్ఛ, సంస్థానాలకు స్వేచ్ఛ

(మొదటిపేజి తరువాయి)

బ్రిటీషుప్రజలనుగురించి బ్రిటీషుప్రభుత్వమును గురించి ప్రతికూలవాక్యములుపలుకువారో ఈసమావేశమును (పత్రికావిలేఖకుల సమావేశమును) ఇంతటితో ఆపుచేసెదను"

"ఈసూచనలన్నిటిని మొత్తంగా ఒప్పుకొనవలెను లేదానిరాకరించవలెను అంతేగాని, ఈ సూచనలలో ప్రస్తుతపుఏర్పాట్లకు సంబంధించినంతవరకుమాత్రము ఒప్పుకొని తక్కిన భాగములను నిరాకరించుటకు వీలులేదు" అని క్రిప్సుగారు నిష్కర్షగా చెప్పిరి.

గవర్నరుజనరలను ఉంచుకొనుట భారతదేశ ప్రయోజనము ఇష్టముఅని క్రిప్సుగారు చెప్పిరి-

క్రిప్సుగారి సూచనలపై పత్రికాభిప్రాయములు

మదరాసునగరపుహిందూపత్రిక ఇట్లు సంపాదకీయములో విమర్శించినది:-

సర్ స్టాఫర్డుక్రిప్సుగారువిశదపరచిన ప్రణాళికలో భర్తీ చేయవలసినభాగములు అనేకములున్నవి, ఈ ప్రణాళికఫలితముగా భారతదేశభవిష్యత్తుపై ప్రధానమైనఅధికారము తొలగుచున్నది. చాలాఅధికారము బ్రిటిషువారిచేతులలోనుండగలదు .....దేశరక్షణ విధానములో అభిప్రాయమిచ్చుటకు నిజమైన బాధ్యతలేకుండ భారతీయప్రజానాయకులకు తమదేశముగురించిన ఆలోచనలలో పాల్గొనుటకు మాత్రమే అవకాశమిచ్చినట్లు చెప్పబడుచున్నది ..... భారతీయసంస్థానములు భారతదేశపుయూనియనులో చేరవచ్చును. లేదా చేరకుండవచ్చును... ఈవిధముగ చేయుటవల్ల చాలఅధికారము బ్రిటిషువారిచేతులలోనుండిపోయి భారతదేశపుయూనియనుకసమైక్యమును విలువలేని శత్రువును ప్రతిఘటించగలశక్తి దుర్బలమౌచున్నది అయూనియనుస్థితిగతులేమగును..... అనేకములైన సమాచారములు ఉండగలిగినప్పుడు రెండుమూడు సంస్థానములుండవలెనుట ఎందుకు!...సంస్థానములు మాత్రమే ప్రస్తుతస్థితిలో ఉండవలసివచ్చును...యూనియనులో చేరవలెనా లేదా అను నిర్ణయము చేసే

అధికారము సంస్థానాధీశులకీయబడినది- అనగా కంటకప్రాయమైన సంస్థానాలలో కనీసము రెండింటనైనను, సంస్థానాధీశులకుతము వారల ప్రజలలో అధికసంఖ్యాకుల మతములుకావు"

... ...

"స్టేట్సుమన్" అను కలకత్తాపత్రిక సంపాదకీయములో ఇట్లున్నది. "ఆసూచనలు ఇంతఅనిష్టంగావచ్చినా సంపూర్ణసంతోషము నొసగగలవు"

"హిందూస్తాన్ స్టాండర్డు" అను పత్రిక ఇట్లు అన్నది: "ఈ పథకము ప్రకారము భారతదేశము అనేకముండును భారతదేశము మూడు వేర్వేరు భాగములుగ చేయబడును- హిందూస్థాన్, పాకిస్థాన్, నరేంద్రస్థాన్-అనునవి ఆభాగములు"

"అమృతబజారుపత్రిక" ఇట్లువ్రాసినది:

"ఈ ఉపద్రవసమయములో ఉండే ప్రభుత్వము పూర్తిగా జాతీయప్రభుత్వమై యుండవలెను, దానికి సంపూర్ణాధికారాలుండవలెను -ఈదేశములో నిర్నైతికసంపదను భౌతికసంపదనుకూడ ఇప్పుడు ఈదేశద్రోహముచేసియున్న శత్రువుతో పోరుటకై సమర్పించవలసియుండవలెను- సివిల్ పరిపాలనవిషయంలో ప్రణాళికలో తెల్పలేదు- సివిల్ వ్యవహారాలలోకూడ బ్రిటిషుప్రభుత్వము భారతీయ పరిపాలనపై పర్యవేక్షణాధికారము కలిగియుండునా? రవతోడివారలఅభిప్రాయములను త్రోసివేయుటకు వైస్రాయికి అధికారము ఉండునా? ఇప్పుడుండే భారతీయపరిపాలన ఈదేశప్రజలకు బాధ్యతైయుండునా లేక ఇండియా మంత్రికో, లేక పార్లమెంటునకో? ఈఅంశాలు స్పష్టము కావలెను.

... ...

బొంబాయిక్రానికల్ పత్రిక ఇట్లువ్రాసినది: ఈ సూచనలు కొన్ని భాగాలుబాగున్నవి- కొన్ని భాగాలు ఉపద్రవకరములైయున్నవి. తక్కినఅంశాలను ఒప్పుకొనేటట్లుచేయుటకు చాలామార్పులవసరమున్నది- ప్రజాప్రతినిధిపరిషత్తుకు సంస్థానాలప్రతినిధులను ఎవరెన్నుకొనవలెనో తెలుపలేదు- సంస్థానాలప్రతినిధులలో కనీసము మూడింటరెండువాల్లయినను సంస్థానప్రజలచే ఎన్నుకొనబడవలెనని మాసూచన- అల్పసంఖ్యాకులకెట్టిరక్షణలిచ్చునో స్పష్టము చేయవలెను-క్రొత్తరాజ్యాంగ

ములోచేరువిషయమును రాష్ట్రాలు సంస్థానముల ఇష్టానిష్టములకువదలుట ఉపద్రవసూచకముగా నున్నది-

... ...

"ఫ్రీప్రెస్ జర్నల్" ఇట్లు వ్రాసినది- "ఈప్రణాళికవల్ల భారతదేశపుమనస్సుకు, బ్రిటనుకు సాధ్యమైనది- భారతదేశమును రాజ్యములోనుండి కొనటకైనా చీలికలుచేయుటఅనునది చక్కగా బోధపడినది- భారతదేశము స్వయం నిర్ణయమును కోరినది- మీరుస్ వీటిన్నిటినిట్లు చేసినారు- ఇప్పుడిచ్చినది రాష్ట్రములకుస్వయం నిర్ణయము, సంస్థానములకు స్వయంనిర్ణయము, అందరికినిస్వయంనిర్ణయము, అవిచ్ఛిన్న భారతదేశమునకుమాత్రము కాదు-

... ...

హిందువులదేశభాషాపత్రికలలో అసంతృప్తి ప్రకటితమైనది- "భారతీయైక్యమత్యము భగ్నమైనది" అనిఒకపత్రికలో శీర్షిక పెట్టబడినది.

... ...

స్థానికపత్రికయగు రహబర్ దక్కన్ పత్రిక క్రిప్సుప్రకటించినభారతరాజ్యాంగ శాసనప్రణాళికమునుగూర్చి అందలివిశేషములనువాటి సారాంశమును తెలుపుచు ఇట్లువ్రాసినది-"కాంగ్రెసువారును ముస్లింలీగువారును దేశీసంస్థానాలవారునుఅందరుతృప్తిపడువిధానమును చూపించినారు లీగువారు ఈదేశములో ఒకజాతికాదు. రెండుజాతులున్నవన్నారు, ప్రజాపరిపాలనయిస్తే ముస్లిములెప్పటికిహిందువులఅధికసంఖ్యాపరిపాలనకు లోబడవలసివారని ఆక్షేపించుచుండిరి- దేశీసంస్థానాలవారుముందురాజ్యాంగములో ఇష్టమైతే చేరవచ్చును లేకుంటే వేరుగా ఉండవచ్చును.

అయితే ఇవంతాయుద్ధానంతరంజరిగే మార్పులు. ఇప్పుడుహిందూస్థానము తనయావచ్ఛక్తితో ఇంగ్లీషువారికి యుద్ధములో సాయపడవలెను-

ఇంతవరకు కాంగ్రెసువారును ముస్లింలీగువారును తమఅభిప్రాయాలప్రకటించలేదు. వారు ఈక్రిప్సుసూచనలు ఒప్పుకొంటారోలేదో.

అయితే మాఅభిప్రాయములో ఇంతకంటె మేలైనట్టివియూ ఇంతకంటె స్పష్టమైనట్టివియూ ఇంతకంటె న్యాయబద్ధమైనట్టివియూనగునిర్ణయము లను బ్రిటిషుప్రభుత్వమువారెన్నడు న్నూచేసియుండలేదు, ఒకవేళవీటిని ఒప్పుకొనకుంటే ఇప్పుడే స్వాతంత్ర్యమియ్యలేదనిన్నీ రాష్ట్రాలు కేంద్రప్రభుత్వములో చేరుండవలెనని నిర్బంధించలేదనిన్నీ కారణాలుచూపిఒప్పుకొనకపోవచ్చును.

కేంబ్రిడ్జ్ నుండి రహబరెదక్కన్కు చౌధరీ రహమతుల్లీ గారు ఇట్లుకంతెచ్చినారు. "నేనిపాకిస్థానుకు సృష్టించినవాడను. ఈ సమయ

ములోముసల్మానులు తమఆశయములను పూర్తిగాపొందవలెను. ఇప్పుడుతప్పితే మరిపొందలేము. బెంగాల్, పాకిస్థాన్, అనురెండే కాక ఉస్మానిస్థాన్ కూడా కావలెనని కోరవలెను- ఇంగ్లీషువారికి హిందువులకు మనము ఒత్తిడి చే లోబడకూడదు- కేవలం బెంగాలు,మరియు పాకిస్థాన్ తో తృప్తిపడితే మనకు అత్యధికమైన ఆపత్తుకలుగును-

సుభేదక్కన్ ఇట్లువ్రాసినది, ఇదిభావికాలములో ఎంతవరకుపకరించునో చెప్పజాలము- కొందరువీటినిఒప్పుకోవచ్చును- కొందరు మార్పులు కోరవచ్చును-కొందరుపూర్తిగాప్రతిఘటించవచ్చును-వీటినిఒప్పుకొంటే పరిశీలకులు పూర్తిగా త్రోసివేయవలెనని అన్నారు- మొత్తానికివిచాలావిశాలముగానున్నవి- ఇష్టములేకున్న బ్రిటిషుసంబంధమునుత్రెంచుకొనుటకు కాంగ్రెసు వారికి హక్కిచ్చినారు-

ముషీరెదక్కన్ ఈవిధముగా అభిప్రాయమిచ్చినది- గవర్నమెంటు రాజ్యాంగశాసనముదీనితో రద్దగును-ఇకముందు ఇండియన్ యూనియన్ రూపమొందును-అన్నిరాష్ట్రాలుకలిసినచో ముందురాజ్యాంగములో భారతదేశమువేకజాతీయకలదగును- లేకున్న ఒక్కయూనియనుకు మారుగా అనేకయూనియనులు ఏర్పడును- క్రిప్సునిర్ణయముప్రకారము ఇకముందుభారతదేశానికి డొమినియనులతో సరిసమానస్థానము లభించును- కాంగ్రెసువారుకోరుచున్న స్వరాజ్యమును ఇంగ్లీషు ప్రభుత్వమువారొప్పుకున్న వారైనారు.

మరియు స్వయం నిర్ణయ హక్కునుకూడా అంగీకరించినారు, ఇవిమూలసూత్రములు-ఇవిలీగువారున్నూ కాంగ్రెసువారున్నూ ఒప్పుకోదగినవి గానున్నవి- అయితేఇవి యుద్ధానంతరమునుచ్చట్లు-

రయ్యతుఈవిధముగా వ్రాసినారు:- ఈక్రిప్సుసూచనలు పూర్తిగాఒప్పుకోవలెను లేదావదలుకోవలెను-సగంసగంపనికిరాదు- ముందురాజ్యాంగములు హిందూస్థానము కోరితే సామ్రాజ్యమునుండివిడిపోవచ్చును-అంటేపూర్ణస్వరాజ్యమిచ్చినారన్నమాట- ఈక్రిప్సునిర్ణయంప్రకారం హిందూస్థానంఒకేయూనియన్ కావచ్చును-వివిధయూనియనులుకావచ్చును- ఏభాగమైనా భావియూనియనులోచేరుటలేదనిన దాని కేపపంచశక్తియు నిర్బంధించజాలదు.స్వయంనిర్ణయానికిముఖ్యస్థానమిచ్చి క్రిప్సుగారు హిందూస్థానమునకు గొప్పమేలుచేసినారు.

ఇప్పుడుహిందూస్థానములోఉండే పరిస్థితులనుబట్టి బ్రిటిషువారుచేసినప్రకటనకంటే మేలైనప్రకటనచేయుటకువీలులేదు- దీనివలన పరస్పరవిరుద్ధములైనసంస్థలకుఅన్నింటికి తృప్తి కలుగుచున్నది-

దేశీసంస్థానాలు ఇష్టమైతే యూనియనులో చేరవచ్చుననిలేదాచేరకుండాఉండవచ్చును-కానిచేరితే యూనియనులోవారిస్థానమెట్లో-స్పష్టముగాలేదు- చేరకపోతేవారు స్వతంత్రరాష్ట్రాలవలె స్వతంత్రముగాయుండవచ్చునా అదియుస్పష్టములేదు

... ...

నాయకుల అభిప్రాయములు

సర్ సికిందర్ హయాత్ ఖాన్ గారిట్లు చెప్పినారు. "ఆసూచనలు న్యాయముపై ఆధారపడియున్నవి- వాటిని నిరాకరించు విషయమునగాని ప్రపంచాభిప్రాయమును ప్రతికూలము చేసికొనరాదగును."

... ...

సర్ సి-పి-రామస్వామిఅయ్యర్ గారిట్లు అనినారు: "రాజ్యాంగనిర్మాణము చేసేపరిషత్తులో చేరుటయో చేరకుండుటయో అఖిలభారతరాజ్యాంగమునచేరుటయో మానుటయో- ఇదిసంస్థానాల ఇష్టమునకువదలబడినది- క్రొత్తసంఘశీర్షరములోనురకు ఇప్పటిపరిస్థితియుండగలదు-దీనివలనఖండమునచేసికొని సార్వభౌమాధికారపు అవరణమునుండితొలగవచ్చును- రాజ్యాంగనిర్ణయమునుచేయుపరిషత్తుకు ఇప్పుడున్నస్థితిననుసరించి ప్రతినిధిపంపవలెను. ప్రతినిధులను సంస్థానప్రభుత్వములు నిర్ణయించవలెనని మూడునుమ-భారతదేశమునకు సాధ్యమైనంతవిస్తృతమైన జాతీయమహోన్నత కలుగుటకు అవసరమగునట్లు సర్దుకొనుటకు అనేకసంస్థానములు యిష్టపడుచున్నవి- వైస్రాయిచెప్పినవాక్యములలో ఎవరుగాని ఏపంసులుగాని లేక ముందు చేసికొనబోవు సంధులలో చేర్చబడగలఅల్పసంఖ్యాకవర్గాలనిగాని ఈప్రణాళికను లక్ష్యపెట్టజాలరు"

ప్రజలకు క్రిప్సుగారి ప్రకటన

సర్ స్టాఫర్డుక్రిప్సుగారు ఢిల్లీలో బ్రాడుకాస్టుకేంద్రమునుండి భారతదేశప్రజలకు మార్చి౩౦వ తేది రాత్రి ఇట్లుప్రసంగించిరి.-

"మీకొకసాహసికదానిని స్మరించినారము కట్టయు మారొక్కటియు వైద్రెనితె అప్పుహస్తమునుగ్రహించి, ప్రస్తుతము మీస్వాతంత్ర్యమును స్వపరిపాలనమును స్థాపించిపూర్తిచేయుటకైపనిచేయుటలో మమ్ములను కలియనివ్వండిఅని మిమ్ములనుకోరుచున్నాము-

"కేరళలో జాతీయ పేటియైనయమపత్రికలలో ప్రకటనమైనపత్రికమునకు సంక్షేపముగ వివరణము ఒసగవలెనిచ్చెదను. ఆపత్రికములో బ్రిటిషు యుద్ధమంత్రివర్గము భారతదేశభవిష్యత్తును గురించిచేసిన

౮వ పేజి చూడుడు

౭ వ పేజీ తరువాయి

సూచనలున్నవి-వాటిని అయుద్ధమంత్రివర్గమునకు నేతమంత్రియు అనిపించియున్నాడు-

"మిందటమారు దేశమున మీరు తెలిసికొనగోరు చున్నది- బ్రిటిషు ప్రభుత్వమున్న, బ్రిటిషు ప్రజ లున్న, గోటుబ్రిటనులో మారులెకే, లేదా బ్రిటిషు సామ్రాజ్యములో చేరియున్న ఏదో మినియును కానివారో, ప్రతినిధులలో అంతస్స్వేచ్ఛగా ఏర్పాటుచేసికొనబడిన రాజ్యాంగముగల సంపూర్ణస్వరాజ్యము భారతీయులు కండవలెనని ఎట్టి శంక మనకుగాని అన్యకముగాకు ఉ స్పష్ట పరచవలెనని మేము కోరితిని,

"అయినప్పుడు ఈ క్రిప్సు ప్రభుత్వము రాష్ట్రీయప్రభుత్వములను నిబంధించుచున్న ఒక రాజ్యాంగమున్నది. ఈకష్టకాలములో ఇప్పుడే మేము క్రొత్త రాజ్యాంగమును ఏర్పరచ [illegible] ప్రతివానికి తెలిసినట్టిదే. అనవిలోందరలోందర గా తేల్చివేయవలసిన ముఖ్యకార్యము

[illegible]

రాజ్యాంగము ఎట్లుండవలెననువిషయమున ఒక నిర్ణయమునకు రాగలరని తలచియుంటిమి-భారతీయ నాయకులలో పరస్పరసమాధానము లేనందున [illegible] స్వాతంత్ర్యమిచ్చుటకు ఆలస్యముచేయుచున్నారని బ్రిటిషు ప్రభుత్వము [illegible] మేమిప్పుడు [illegible] మార్గమును చూపుచున్నాము-ఈమార్గమునుపట్టుకొని స్వాతంత్ర్యమును పొందుటని భారతీయులది-ఈఅవకాశమును వదలుకొన్నచో, అందుకువారలే అపరాధులగుదురు- కార్యము [illegible] మేమింతకన్న [illegible] కోరుచున్నాము-

"అల్పసంఖ్యాకవర్గములకు క్రొత్త భారతదేశ [illegible] రాజ్యాంగ [illegible] ఏర్పాటులను చేయగలమని [illegible] బ్రిటిషు ప్రభుత్వము [illegible] అల్పసంఖ్యాకవర్గముల [illegible] బ్రిటిషు ప్రభుత్వము [illegible] క్రొత్త భారతదేశపు [illegible] ఏర్పాటు [illegible]

"ఈ [illegible] భారతీయ [illegible] ఒప్పుకొన్నచో, [illegible] అవసరములైన సంప్రతింపులను [illegible]

[illegible]

శికింద్రాబాదు డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో ఓరిజనల్ సూట్ నెం 65 ఆఫ్ 1939

వాదులు

బెజగం వీరన్న మరియు యితరులు

ప్రతివాదులు

రాంరతన్ మరియు యింకొకరు

ఈ క్రింద సంతకము చేసినవారు, శికింద్రాబాదు డిస్ట్రిక్టు మున్సిఫ్ గారిచే రెసీవర్‌గా నియమింపబడి. సేట్ మనహ గోపాల్ మరియు వారి మైనరు కుమారుడు రాంరతన్ మరియు వీరంతు భార్య నానిబాయి హక్కు భుక్తముల లోయున్న ఈ క్రింద వివరింపబడిన విలువయైన స్థిరాస్తిని సర్వహక్కులతో నహా వేలముద్వారా ఎక్కువ పాటపెట్టిన వారికి, శికింద్రాబాదు డిస్ట్రిక్టు మున్సిఫ్ వారు ఒప్పుకొని ధృవపరచిన పిమ్మట అమ్మబడును వేలము 5 మరియు 6 ఎప్రిల్ 1942 తేదీలలో జరుగును. అమ్మకము యొక్క నియమములు రెసీవరుగారి నుండి కార్యాలయ దినములలో ఉదయము 7-30 నుండి 9-30 గంటలమధ్య 816, సుల్తాన్‌బజారు హైద్రాబాదు దక్కన్ నందు పొందవచ్చును.

అమ్మకమునకున్న ఆస్తి

1. శికింద్రాబాదు- గంజ్‌బజారులో యున్న నెం. 1729 మరియు 1730 యిల్లు

2- శికింద్రాబాదు రాణీగంజులో యున్న 7811 రుగల యిల్లు.

మొదటియింటి వేలము 5-4-1942 తేది ఉదయము 9-0 గంటల కున్ను

రెండవయింటి వేలము 6-4-1942 తేది ఉదయము 9-0 గంటల కున్ను ఆయా యిండ్లవద్దనే జరుగును.

(సం.) కె. శ్రీనివాస రాఘవాచారి

బి. ఎ. బి. యల్. రెసీవరు.

క్రిప్సు గారి సంభాషణలు

గాంధి మహాత్మునితో

ముగ్గురు సంస్థానపు దివానుల సంభాషణలు

మౌలానా ఆజాదు, అసఫాలీ గార్లు రెండోసారి ఆవాళ తేదిన క్రిప్సుగారితో మాట్లాడిరి.

మౌలానా ఆజాదు, అసఫాలీ గార్లు కాంగ్రెసు పక్షమునను, జిన్నాగారు ముస్లింలీగుపక్షమునను, సావర్కారు, ముఖర్జీ, డా. జే (?) [illegible] గార్లు హిందూమహాసభ పక్షమునను క్రిప్సుగారితో మాట్లాడిరి.

సాయంకాలము [illegible] నిముషములనుండి [illegible] గంటల [illegible] ఆవాళ [illegible] క్రిప్సు గారితో సర్ సికందరహయాతు ఖాను గారు మాట్లాడిరి.

మ. ఘ. వ. నిజాముగారి ప్రతినిధులు

హైదరాబాదు నిజాము గారి ప్రతినిధులుగా ఛత్తారినవాబు, నవాబు [illegible] జంగు, నవాబు [illegible], సయ్యదు అబ్దుల్ అజీజు గార్లు క్రిప్సు గారితో మాట్లాడిరి.

క్రిప్సు గారితో మాట్లాడి [illegible] వచ్చినతరువాత [illegible] విలేఖరులతో యిట్లు చెప్పిరి:- "[illegible] మీరంగీకరించండి. [illegible]" అని [illegible] క్రిప్సుగారు మాతో మాట్లాడిరి-భారత హిందూ మహాసభ కార్యకంఘము వారాలోచించి నిర్ణయించును."

"మేము పాకిస్తానుతో పోరాడుదుము" అని సావర్కారు గారు [illegible] చెప్పిరి.

నరేంద్రమండలి ప్రతినిధులు

నవనగరము జాం సాహెబు, [illegible] మహారాజా, [illegible] భోపాలునవాబు సర్ వి.టి. కృష్ణమాచార్యులు, సర్ సి.పి. రామస్వామయ్యరు, [illegible] నవాబు, సర్ [illegible] మిర్జా [illegible] గార్లు నరేంద్రమండలి ప్రతినిధులుగా నేడుదయమున క్రిప్సు గారితో మాట్లాడిరి.

ముగ్గురుదివానులు మహాత్మునితో మాట్లాడుట

ఆవాళతేదిరాత్రి తిరువాన్కూరు, కాశ్మీరు, బరోడా సంస్థానాల దివానులైన రామస్వామయ్యరు, గోపాలస్వామయ్యంగారు, కృష్ణమాచారి గార్లు బిర్లాభవనములో గాంధిమహాత్మునితో [illegible] మాట్లాడిరి- ఇది [illegible] [illegible] మాట్లాడుకున్నారు.

ప్రత్యేకకర్ణాటక రాష్ట్రము

కర్ణాటకమును ఒకప్రత్యేకరాష్ట్రముగా చేయవలెనని [illegible] కర్ణాటకమహాసభ [illegible] క్రిప్సు గారికిచ్చి [illegible] వార్తలవలన తెలిసినది-

సర్ స్టాఫర్డ్ క్రిప్సు గారు [illegible] గంటలకు బిర్లాభవనమునకు [illegible] క్రిప్సు [illegible] పండిట్ జవహర్‌లాల్ [illegible] సర్ స్టాఫర్డ్‌తో [illegible] క్రిప్సుగారి [illegible] గాంధిమహాత్ముడున్న [illegible] కాంగ్రెసు [illegible]

క్రిప్సు [illegible] మహాత్మా గాంధితో [illegible] ప్రధానమంత్రియైన [illegible] మౌలానా ఆజాదు పండిత జవహర్‌లాల్ [illegible] గార్లమధ్యాహ్నం [illegible] గంటలకు సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారితో మాట్లాడిరి-

ప్రకటన

మహాత్మ నిజామత్ అబ్కారీ ముల్కి సర్కారుఆలీ

రెండవ సెమాహి సన్ ౧౩౫౧ఫ. జాగీరాతు కల్లు అమదని చెక్కులు ఈ మహాత్మలో క్రింద నుదహరించిన తారీఖులందు ఇవ్వబడును.

మొదటిమూర్చ్ ౫ నుంచి ౯ ఖుర్దాద్ సన్ ౧౩౫౧ ఫ. రెండవ మూర్చ్ ౧౫ ఖుర్దాద్ సన్ ౧౩౫౧ మూడవమూర్చ్ ౧౫ తీరు సన్ ౧౩౫౧ఫ నాల్గవమూర్చ్ ౧౫ అమర్దాద్ సన్ ౧౩౫౧ఫ.

అందరు జాగీరుదారుసాహెబ్లు మరియు మఖ్తాదారుసాహెబులు పైనియమింపబడిన తారీఖులలో చెక్కులు తీసుకొనవలయును-

మదద్గార్ నాజిం, అబ్కారీ

హైదరాబాదు ప్రతినిధులు

సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో హైదరాబాదు ప్రతినిధులు చర్చలుసాగించినవిషయాలను గూర్చి నరేంద్రమండలివారు చర్చించిన విషయాలేగాక, హైదరాబాదుకుప్రత్యేకమైన విషయాలుమాత్రం కొన్ని అదనముగా చర్చించబడినవని తెలుస్తున్నది. హైదరాబాదుకుసంబంధించిన వాటినిగురించి చర్చలు [illegible] తెలుస్తున్నది-బ్రిటిషుఇండియా [illegible] అభివృద్ధిచేసినట్లైతే హైదరాబాదుసంస్థానానికి ఎంతమాత్రమూ లేదని ఈరాయబారవర్గపుఅధ్యక్షుడు హైదరాబాదులో చెప్పినవిషయాన్ని యీరాయబారవర్గమువారు సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో సమావేశంలో స్పష్టపరచిరని తెలుస్తున్నది-

బెంగాల్ రాష్ట్రప్రధానమంత్రి ఫజుల్ హక్కుగారు నేడుసర్ స్టాఫర్డ్ క్రిప్సును కలుసుకొని [illegible] నిముషాలసేపు సంభాషించిరి-

కాంగ్రెసు కార్యవర్గ సమావేశము

కాంగ్రెసుకార్యవర్గసమావేశము మార్చి [illegible] తేది సాయంకాలము, [illegible] ఉదయము ౧౧ గంటలవరకున్న జరిగినది.

క్రిప్సు గారు తెచ్చిన సూచనలను ఒప్పుకొనుచు యుద్ధకాలము లో భారతదేశ రక్షణను బ్రిటిషు, భారతదేశాలసంయుక్తబాధ్యత ఒప్పుకొనబడునో లేదో [illegible] రాజగోపాలాచారిగారుతెలమునున్నారని "టైమ్సు ఆఫ్ ఇండియా" [illegible] గాంధిగారి సర్గను [illegible] కాంగ్రెసు నమ్మకము [illegible] ప్రాధింపబున్నదట.

సుభాషుచంద్రుని మరణం

సందేహాస్పదమే

సుభాషు చంద్రబోసు విమానంలో టోకియోకు ప్రయాణమై [illegible] మరణించె నన్న వార్త సందేహాస్పదంగా వినపడుతున్నది.

విమానప్రమాదాన్ని గురించి [illegible] అబడిమొదటివార్తలో బెర్లినులోవున్నాడనుకొనే సుభాష్‌చంద్రబోసు పేరుగాని టోకియోలో వున్నాడనే రాష్‌బిహారిబోసు పేరుగాని ఉదహరింపబడిపుండలేదు. [ఈ రెండు పేరులు గాక మరెవరో అనుమందులబాయి?] ఈవిమానాచారం రేడియో ద్వారా తెమొదటటలయిలుపడ్డది-జర్మను అధికారవార్తాసంఘంగానీ, జర్మన్ ఓ [illegible] గాని ఈప్రమాదంవిషయంలో ఏదో [illegible]

[illegible] ఉదహరించలేదు.

సుభాష్‌చంద్రబోసుకుప్రమాదం కలిగినదనిమొదట తెలియజేసినది ఫ్రెంచి రేడియో [illegible] ప్రకటించినది. [illegible] రంగాలనుకొని సుభాష్‌బోసు [illegible] తెల్పినట్లుగా నిపిస్తున్నది.

ఆంధ్రమహాసభ ప్రతినిధులు

సర్ విజయాగారికి

సర్ స్టాఫర్డ్ క్రిప్సు నుంచి సమాధానము

క్రొత్తఢిల్లి, మార్చి [illegible]

ఆంధ్రమహాసభఅధ్యక్షుడు విజయనగరపు మహారాజకుమార్ సర్ విజయా గారు ఈదిగువ ప్రకటన చేసినారు-

సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారి అంతరంగిక కార్యదర్శి వద్దనుంచి మార్చి [illegible] తేదిగల ఈదిగువలేఖ నాకివ్వబడి అందినది.

"ఆంధ్రమహాసభ తరఫున ఒకప్రతినిధి వర్గము రావడం అవసరమని సర్ స్టాఫర్డ్ క్రిప్సు భావించలేదు-ఆయనను ఆంధ్రమహాసభవారు ఇప్పటికే ప్రతినిధివర్గాన్ని పంపడం ముఖ్యంగా ఆంధ్ర [illegible] [illegible] అంగీకరింపకోల్లదు-యుద్ధసమయంలో [illegible] దీర్ఘ [illegible] కార్యంకాదని సర్ స్టాఫర్డ్‌గారి [illegible] [illegible] ఆంధ్రమహాసభతరఫున ప్రతినిధి గాకపోయినా, [illegible] ఇతరప్రతినిధులతో కలిసికొంటారని [illegible] [illegible]

[illegible] బాధ్యతవహించి [illegible] సర్ స్టాఫర్డ్ క్రిప్సు [illegible] ఆంధ్రమహాసభ కార్యవర్గ [illegible] [illegible]

గురువారము 2 ఏప్రిల్ 1942 మొదలు

రెండవ ప్రపంచయుద్ధము

తెలుగువివరణతో

అత్యద్భుతచిత్రము

సరిగా యుద్ధకాలమున ఫిలిము తీయబడిన సంఘటనలు

పూర్తిగా రెండు గంటలకాలము చూపబడుచున్నది

మిత్రమండలివారు తన శత్రువులతో విమానములలో ఎట్లుపోరాడిరో భూమిపైనను సముద్రముపైన ఎట్లు ఎదుర్కొనిరో చూడండి

యింకాదీనిలో—

డచ్ ఈస్టుయిండీస్‌లో యుద్ధప్రవాహ— [illegible] ముందు యుద్ధము— ఉత్తరమున ఫిన్నులలో యుద్ధము ఎడారులలో విజయములు విమానముల దాడులు — పసిఫిక్ మహాసముద్రములో యుద్ధము— జపాను నౌకాబలముల వివరము— రష్యావారి [illegible]— సిరియాలో దాడి —ఇరాన్ రష్యాకు అమెరికావారి సహాయము మొదలగునవి విపులముగా

చూపబడుచున్నవి-

ఇందర్‌టాకీస్

సికిందరాబాదు

మ. ఘ. వ నిజాంస్టేటు రైల్వే.

నోటీసు

7. ఏప్రిల్ 1942 నుండి జానకంపేట బోధన్ లైనులో జానకంపేట జంక్షను మరియు ఆలీసాగరు మధ్యనున్న జానకంపేటబోర్డు స్టేషను రాకపోకల వ్యాపారములకు మూయబడినది.

డి. 1-4-1942

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

భారతదేశానికిఅవసరమైన నౌకాదళము

"భారతదేశానికి [illegible] సముద్ర వ్యాపారము న్నది-సంవత్సరానికి ౭౦౦కోట్ల రూపాయీల వ్యాపారముజరుగుచున్నది- ఈవిషయ ప్రాముఖ్య మును భారతదేశములో అందరికినిచక్కగా తెలియవలె [illegible]" అని రాయలుఇండియను నేవీకమాం డింగుఫ్లాగుఆఫీసరుఅగు వైసుఅడ్మిరలు సర్ హెర్బర్టు ఫిట్జర్బర్టుగారు పత్రికాప్రతినిధులతో వారు ప్రథమసమావేశములో చెప్పిరి- వారింకను ఇట్లు చెప్పిరి:-

ఏదేశముగాని నౌకాదళముమీద ఆధారపడ కుండ ఉండలేదు-సముద్ర వ్యాపారానికి మంచిబల మైన నౌకాదళములవసరము-ఈదేశము చాలాకా లమునుండి [illegible] ముఖ్యముగా దళంచ ముగాని నౌకాభివృద్ధినిగురించి ఆలోచించలేదు- భారతదేశమునుండి [illegible] స్వయముగా బలమైననౌకాదళమునునిర్మించుకొని ఉండవలె నది-నౌకాదళముతో భారతదేశానికి [illegible] [illegible]

"భారతదేశము సురక్షితంగా ఉండవలెనన్న [illegible]

[illegible]

మహాత్మునితో క్రిప్సు సంభాషణ విశేషాలు

మార్చి ౨౭వతేదిన గాంధిమహాత్ముడుఢిల్లీ-దే శాయిలో మధ్యాహ్నము ౨౹౦గంటలకు క్రిప్సు గారిబంగళావద్దకువచ్చెను-క్రిప్సుగారు స్వయము గా కారువద్దకువచ్చి తలుపును తెరచిరి- "మీరు ఖులాసాగాఉన్నారా?" అని మహాత్ముని అడిగిరి- "మిమ్ముల చూడగలిగినందుకు నేనుచాలా సం తోషించుచున్నాను" అని మహాత్ముడనెను-మహా త్ముడు బంగళాలోపలికి వెళ్లుటకుముందుగా ఒక సారిఅటుయిటుచూచెను-అక్కడ చాల పెద్దగుం పు కనబడెను-"మీకుచాలా పెద్దపరివారమున్నదే" అని మహాత్ముడుక్రిప్సుగారితో అనిరి-వీరందరు ఫొటోగ్రాఫులను తీసేవారుఅని క్రిప్సుగారనిరి.

మధ్యాహ్నం౩గం౹౦గంటలకు క్రిప్సుగారు మ,మహాత్ముడునులోపలికి వెళ్లిరి-[illegible] [illegible] రెండుగంటలసేపు సంభాషణలుజరిగెను-

[illegible]

మా అంతర్గతమైనదికాదు-అతిముఖ్యమైనవిషయ మనితోచినప్పుడు నేనుమాటలాడుటకు దీనిల్లో నాకేమీఅభ్యంతరము కలుగదు- ఎవరైనప్రశ్న అడిగిన నేనుజవాబుచెప్పుటకు యిదిఅడ్డుపడదు. అతిముఖ్యమైనవిషయములనుగురించి నేనుఅత్య ధికమైనదీక్షతోఆలోచించవలసివచ్చినప్పు డెల్ల నేనుమౌనవ్రతమునుపూనుచుందును. ఈపద్ధ తిని నేనిమధ్య ప్రారంభించినాను. ప్రతిసోమవా రము నాడు నేను మౌనవ్రతమునుపూనుచుందును. అప్పుడు నేను యెవరితోనుమాటలాడను. జవాబు లను కాగితముమీదవ్రాసి వారికి యిచ్చెదను. ఇది అట్టిదికాదు- దీనిలో నేను నిరభ్యంతరముగా మాట్లాడుచుందును.

Golkonda Patrika

Volu 16 — నెం 59 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 2—4—1942

ఇండియాలో క్రిప్సుగారి కార్యక్రమము

పత్రికా ప్రతినిధులతో సర్ స్టాఫర్డు క్రిప్సుగారి అభిభాషణము

ఢిల్లీలో మార్చి ౨౯వ తేదీ సాయంకాలము పత్రికా ప్రతినిధుల సభలో క్రిప్సు గారిట్లు చెప్పిరి- "నేను యింతకుముందు భారతీయులకు మిత్రుడనే- భారతీయులకట్లు సాకభితిగారవమున్నది. [illegible]

[illegible]

తో రాంపిమషనులు సంభాషించిరి

క్రిప్సుగారితో నరేంద్రుల సంభాషణ

క్రిప్సుగారితో నవనగర సంస్థానాధీశుడు జం సాహెబు గారును, బికనీరు మహారాజాగారును మార్చి ౨౯వ తేదీయందును సంభాషించిరి- సంస్థానాధీశులు సంతోషముతో నున్నారు ఢిల్లీలో రాజకీయ నాయకులు కార్యక్రమమేలాగా జరుపుచేసిన ప్రకటనను మెచ్చుకొనుచున్నారు, జం సాహెబు గారు అభివృద్ధిప్రతిపాదనకు సంస్థానాధీశులవర్గమునకు సానుకూల్యమువహింపవచ్చును. కాశ్మీరము మహారాజా గారు కొన్ని ఆగ్రగాములైన సంస్థానాలకు సానుకూల్యమువహించవచ్చును

బికనీరుసౌధములో ఇతరులు సంస్థానాధీశులు, మంత్రులునుకలిసి బ్రిటిషు సూచనలనుగురించి ఆలోచించి సంతృప్తి తెలిపిరి. ఈసంతృప్తిని జం సాహెబుగారు క్రిప్సుగారికి తెలియజేసినారట.

౨౬వ మార్చి గురువారము సాయంకాలము ౫గంటలకు హైదరాబాదునగరంలో అంధ్రయువతీ మండలిపక్షమున శ్రీ [illegible] శ్రీమతి సంజీవులమ్మగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. [illegible]

[illegible]

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

1942 సంవత్సరము 1 ఏప్రెలునుండి యీక్రింది ప్రయాణికుల చౌక చార్జిలు రద్దుచేయబడి తీసివేయబడును

చౌకవివరము	1941 అక్టోబరు నెం 35 టైంటేబుల్ అండ్ గైడులోని దాఖలా పేరా నెం	పేజి నెం.
1 మ- ఘ- వ- నిజాంస్టేటురైల్వేలోని కొన్ని స్టేషనులనుండి 1- బి- యన్- రైల్వే 2- బి- యన్- డబ్ల్యు మరియు 3- ఇ- ఐ- ఆర్- రైల్వేలోని కొన్ని స్టేషన్లకు యివ్వబడు 1, 2 తరగతుల సాధారణ రిటర్న టిక్కెట్లు	28	88
2 ఇ- ఐ- ఆర్ రైల్వేలోని అన్ని స్టేషన్లనుండి మ- ఘ- వ- నిజాంస్టేటురైల్వేలోని అన్ని స్టేషన్లకు 1, 2 మరియు ఇంటర్ తరగతులలో సాధారణ రిటర్న టిక్కెట్లు	24	89

చీఫ్ కమర్షియల్ మేనేజర్

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ఈరైల్వేలో హిందూముస్లిముల భోజనవసతుల ఏర్పాటుకొరకై టెండర్లు కావలెనుగనుక సికింద్రాబాదులో మ. ఘ. వ. నిజాంస్టేటురైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరుగారు 15 ఏప్రిలు 1942 బుధవారమునాడు సాయంకాలము 3 గంటలకు తీసుకొందురు-

సవిస్తారనియమములు గలిగిన టెండరుఫారములు సికింద్రాబాదు(దక్కన్)లో మ. ఘ. వ. నిజాంస్టేటురైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరు కార్యాలయములో ఒక్కొక్కదానికి రూ. 1 నగదు చెల్లించినచో యివ్వబడును- యీ ఫారం వాపసు యివ్వబడదు-

సికింద్రాబాదు
1 ఏప్రిలు 1942

చీఫ్ కమర్షియల్ మేనేజరు

[illegible]

జపాను సేనలతోకూడ జపాను కనుకూలురైన బర్మీయులు

యుద్ధవిశేషములు

ఈమార్చి ౨౯,౩౦ తారీఖులలో [illegible] యుద్ధ వార్తలీదిగువ వివరింపబడుచున్నవి

బర్మాలో యుద్ధము

ఇప్పుడుబర్మాలో జపానీయసేనలు కొన్ని ప్రాంతాలమీదను,మరికొన్ని ఐరావతినదిపొంటను నడచుచున్నవి. [illegible]

[illegible]

చైనాలో యుద్ధము

[illegible]

ఆస్ట్రేలియాప్రాంతపు పోరాటము

[illegible]

ఫిలుప్పైనులలో యుద్ధము

ఫిలిప్పైను ద్వీపంలో [illegible] జపానీయులపై ఫిలిప్పైనువారి విమానాలు బాంబులువేసినవి.

ఫిలిప్పైనువారికిగూడాపై జపానువారి విమానాలు బాంబులువేసినవి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L